క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చౌటుప్పల్ : మండల పరిధిలోని చౌటుప్పల్, దండుమల్కాపురం గ్రామాల్లోని విద్యుత్ సబ్ స్టేషన్‌లలో మరమ్మతుల కారణంగా నేడు (ఆదివారం) విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ట్రాన్స్‌కో ఏఈ సతీష్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మల్కాపురం పరిధిలోని మల్కాపురం, తూప్రాన్‌పేట గ్రామాలకు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 02గంట వరకు, చౌటుప్పల్ పరిధిలోని చౌటుప్పల్, లింగోజిగూడెం, అంకిరెడ్డిగూడెం గ్రామాలకు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 01గంటల వరకు సరఫరా ఉండదన్నారు. గృహ, వ్యవసాయ, వాణిజ్య, పరిశ్రమల వినియోగదారులు ఈ విషయాన్ని గుర్తించి తమకు సహకరించాలని ఆయన కోరారు.

నేడు యాదాద్రి ఆలయ నిర్మాణ శిల్పికి సన్మానం

చౌటుప్పల్ : యాదాద్రి శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవాలయ నిర్మాణ శిల్పి డాక్టర్ వేలు ఆనందచార్యులకు విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ ఆధ్వర్యంలో నేడు(ఆదివారం) శిల్పకళా సామ్రాట్ బిరుదు, రాచకొండ పురస్కారాన్ని అందజేసి ఘనంగా సత్కరిస్తున్నట్లు నిర్వహణ సభ్యుడు రాచకొండ భాస్కరాచార్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక గట్టు శ్రీరాములు ఫంక్షన్‌హాల్‌లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నాయకులపై కేసు నమోదు సరికాదు

తుర్కపల్లి : డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల కోసం ఆందోళన చేసిన నాయకులపై కేసులు నమోదు చేయడం సరికాదని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్‌గౌడ్ అన్నారు. శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో మాట్లాడారు. తెలంగాణ చౌరస్తాలో అర్హులైన లబ్ధిదారులతో కలిసి రాస్తారోకో నిర్వహించిన పడాల శ్రీనివాస్(అడ్వకేట్), బీజేపీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి, వార్డు సభ్యులు ఆకుల సతీశ్‌లతో పాటు తనపై దౌర్జన్యంగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంతటి పోరాటాలకైనా ఎన్ని కేసులు పెట్టుకున్నా భయపడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

మోత్కూరు : క్రీడా పోటీలు మానసిక ఉల్లాసాన్ని, దేహ దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వడ్డేపల్లి రవి అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో అంగడి బజార్ క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను శనివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, దేవరపల్లి రంగారెడ్డి, అవిశెట్టి రాజు, కొప్పుల రవీందర్ రెడ్డి, నిమ్మల శ్రీను, బద్దం మహేందర్‌రెడ్డి, కిరణ్‌కుమార్, ఉత్తేజ్, ఉదయ్, ఎడ్ల సంతోష్, బందారపు శ్రీహరి, రాహుల్, వెంకటేష్, కల్లూరి ఉదయ్, సంపత్, మధు, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ నర్సింగ్ అసిస్టెంట్‌గా కొండగడప యువకుడు


శివశంకర్

మోత్కూరు : మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామ యువకుడు దొండ శివశంకర్ 2022 చెన్నయ్‌లో నిర్వహించిన ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో నర్సింగ్ అసిస్టెంట్ రన్నింగ్ క్వాలిఫై అయి చెన్నయ్ జడ్ఆర్ఓ ఆర్మీ రిక్రూట్‌మెంట్ బోర్డు ఫిబ్రవరి 26న నిర్వహించిన ఎగ్జామ్‌లో మెరిట్ సాధించి ఉద్యోగం పొందాడు. యువకుడు కొండగడప గ్రామ యువతకు ఆదర్శంగా నిలవడాన్ని ఆ గ్రామానికి చెందిన ప్రముఖులు అభినందించారు.

గ్రామ దేవతలకు బోనాలు


బోనాలతో వెళ్తున్న మహిళలు

రాజాపేట : మండల కేంద్రంలో శ్రీ కనకదుర్గా మాత కల్యాణోత్సవంలో భాగంగా శనివారం గ్రామ దేవతలకు మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోచమ్మకు, మాతమ్మకు, ఎల్లమ్మకు, దుర్గామాతలకు మహిళలు డప్పువాయిద్యాలతో శివసత్తుల పూనకాలతో ఊరేగింపుగా బోనాలను మహిళలు తీసుకెళ్లి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా పసుపు, కుంకుమ, గాజులు, వస్త్రాలు వడిబియ్యాలు సమర్పించుకున్ని మొక్కులు తీర్చుకున్నారు.

దేవతా విగ్రహాల ప్రతిష్ఠాపన

భువనగిరి : మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలో శ్రీ సుదర్శన లక్ష్మీనర్సింహ్మ స్వామి దేవస్థానంలో శనివారం దేవతా విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయుడు బత్తిని రాములు సభ్యులు మంగమ్మ, అంజనేయులు, జంగయ్య, సత్తమ్మ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

భువనగిరిటౌన్ : మహిళలకు గల చట్టపరమైన హక్కులు, సాధికారిత అంశంపై తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో శనివారం భువనగిరి ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ జి.కవిత పాల్గొని మాట్లాడారు. దీంతో పాటు రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులు, విధులు, చట్టాలు రూపకల్పన, ఆస్తి హక్కులు, తదితర అంశాలను మహిళా హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ స్వరాజ్యం, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిలర్ శంకర్, పాల్గొన్నారు.

విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ..

రామన్నపేట : విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్, అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి చందన అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలోని క్రిష్ణవేణి హైస్కూల్‌లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో వారు మాట్లాడారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎస్ఐ ఎం.లక్ష్మయ్య, కరస్పాండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జీవీఎస్ఎస్ మణి, న్యాయవాదులు పాల్గొన్నారు.

గుండాల : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆలేరు సివిల్ జడ్జి సూర సుమలత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అనంతరం జిల్లా ప్రజా ప్రతినిధులను, అధికారులను, జడ్జిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, గ్రామ సర్పంచ్ వరలక్ష్మి, సీడబ్ల్యూసీ మెంబర్ మల్లేష్, సీడీపీఓ జ్యోత్స్న, తహసీల్దార్ జి.జ్యోతి, ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, ఎస్ఐ యాకన్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు షమీమ్‌భేగం, యాకుపాషాభేగం, మహిళా సర్పంచ్‌లు విజితా రెడ్డి, రాధిక, మాధవి, పాల్గొన్నారు.


రామన్నపేట : న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి చందన

అవరోధాలను అధిగమించాలి

చౌటుప్పల్ : మహిళా సమాజం తమకు అడ్డంకిగా ఉన్న అవరోధాలను అధిగమించాలని చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఇన్‌చార్జ్ న్యాయమూర్తి ఎస్.చందన తెలిపారు. అవరోధాలను అధిగవిస్తేనే జీవితంలో అత్యున్నత స్థానాలను ఎదుగుతామన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల–కళాశాలలో శనివారం నిర్వహించిన ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వేడుకలను ప్రారంభించిన అనంతరం విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ ప్రధానకార్యదర్శి వెంకటాచలపతి, కళాశాల ప్రిన్సిపల్ వి.సరోజమ్మ, న్యాయవాదులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న క్రీడా పోటీలు

బీబీనగర్ : మహిళా దినోత్సవం సందర్భంగా ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న క్రీడా పోటీలు శనివారం కొనసాగాయి . మూడో రోజు మహిళా ప్రజా ప్రతినిధులు, మహిళా ఉద్యోగులకు ఖో ఖో పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపర్‌టెండెంట్ శివకుమార్, సీనియర్ అసిస్టెంట్ కిరణ్‌జ్యోతి, వివిధ శాఖల ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.


గుండాల : మాట్లాడుతున్న ఆలేరు సివిల్ జడ్జి సూర సుమలత


ఆత్మకూరు(ఎం) : మహిళా ప్రజా ప్రతినిధులను, ఉద్యోగులను సన్మానిస్తున్న అధికారులు

సంస్థాన్ నారాయణపురం : స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మహిళా ప్రజాప్రతినిధులు, అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గుత్తా ఉమాదేవి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, తహసీల్దార్ శ్రీనివాస్‌రాజు, ఎంపీడీఓ రాములు, డిప్యూటీ తహసీల్దార్ పలవిరెడ్డి, ఆర్ఐ కవిత, అరుణ, జయమ్మ ఉన్నారు.

ఆత్మకూరు(ఎం) : మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఐసీడీఎస్ మోత్కూరు ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మంగమ్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత, ఐసీడీఎస్ ప్రాజెక్టు పీడీ జోత్స్న, ఎంపీడీఓ బి. యాదగిరి, సూపర్‌వైజర్ జ్యోతితో పాటు అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వరద కాల్వను పునరుద్ధరించాలని వినతి

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామ శివారులోని లక్కారం వరదకాల్వను పూడ్చివేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ లక్కారం గ్రామస్తులు శనివారం తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మల్కాపురం శివారులోని తెప్పలచెరువు నుండి లక్కారం వరకు వరద నీరు వచ్చే విధంగా 1996సంవత్సరంలో కాల్వ రూపొందించారని తెలిపారు. ఆ కాల్వ ద్వారానే దిగువన ఉన్న మల్కాపురం, ఖైతాపురం, లక్కారం, చౌటుప్పల్ చెరువుల్లోకి వరద నీరు చేరుతుందన్నారు. ఇష్టానుసారంగా కాలువలు పూడ్చిన రియల్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాల్వను యథావిధిగా పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, మాజీ సర్పంచ్ పాశం సంజయ్‌బాబు, మాజీ ఎంపీటీసీ కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, గ్రామస్తులు బాలరాజు ఉన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, లక్కారం గ్రామస్తులు

వైభవంగా లక్ష్మీనారాయణ స్వామి లక్ష పుష్పార్చన

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. బుట్టలలో పలు రకాల పుష్పాలను మంగళవాయిద్యాలతో శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయ నుంచి ప్రదర్శనగా తీసుకొని వచ్చి స్వామివారికి అర్చన నిర్వహించారు. అనంతరం భక్తులకు మహాన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అంకం యాదగిరి, తడక శంకర్, ధర్మకర్తలు రఘు, ప్రకాశ్, ఉభయాకర్, ఇందిర మల్లేశ్, లింగస్వామి, మహేశ్, లక్ష్మీకాంత్, లింగాచారి, బాలరత్నం, పాల్గొన్నారు.


పూల బుట్టలతో ప్రదర్శనగా వస్తున్న భక్తులు

నిర్లక్ష్యంగా వాహనాలు నడపవద్దు

ఆలేరురూరల్ : వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యం , అతివేగం, తగదని, రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలని ట్రాఫిక్ సీఐ శివశంకర్ అన్నారు. శనివారం ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామంలో లివింగ్ ట్రీ డిస్కవరీ హైస్కూల్ విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ పి. రాజు, కానిస్టేబుల్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రినిపాల్ సుమలత, టీచర్లు ఉన్నారు.

యాదగిరిగుట్ట : మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ట్రాఫిక్ సీఐ శివశంకర్‌గౌడ్ అన్నారు. ఇటీవల మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులకు ఆలేరు జేఎఫ్‌సీఎం కోర్టు శనివారం జరిమానాలు విధించినట్లు వెల్లడించారు. 48మంది డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డారని పేర్కొన్నారు. వీరిలో 26 మందికి రూ.2వేలు జరిమానాలు విధించారని, మరో 17 మందికి రూ.2వేలు జరిమానాలతో పాటు ఒక్క రోజు జైలు శిక్ష, మరో నలుగురికి రూ.2వేల జరిమానాతో పాటు రెండు రోజుల జైలు శిక్ష విధించారని వెల్లడించారు. 22 ద్విచక్రవాహనాలు, త్రి వీలర్, 25 ఫోర్ విలర్స్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు.

బాధితులకు 'మోత్కూరు వాట్సాప్ గ్రూప్' చేయూత

మోత్కూరు : మున్సిపల్ కేంద్రానికి చెందిన కొండ రవి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి తలకు తీవ్ర గాయాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడి చికిత్స కోసం రూ.10లక్షలకు పైగా ఖర్చు అవుతుంది. అద్దె ఇంట్లో నివసిస్తున్న అతడికి వైద్యం , కుటుంబ పరిస్థితులు ఇబ్బందిగా మారడంతో ఆయన కుటుంబ సభ్యులు 'మన మోత్కూరు వాట్సాప్ గ్రూపు సభ్యుల 'ను ఆశ్రయించారు. తక్షణమే స్పందించిన సభ్యులు, వారి వంతుగా దాతలు రూ.24వేలు అందించగా ఆ చెక్కును రవికి నేరుగా అందజేశారు. ఇటీవల మృతిచెందిన మెండె శోభ అంత్యక్రియలకు గతంలో 15వేలు అందించగా మిగతా డబ్బులు రూ.12 వేలను మృతుడి సోదరుడు సతీశ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాట్సాప్ గ్రూపు ప్రతినిధులు దబ్బెటి సోంబాబు, గంధం శ్రీనివాసరావు, కారుపోతుల వెంకన్న, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, కోమటి మత్స్యగిరి, వెంకన్న, అనిల్, నరేందర్, ఎం.డీ.షాకీర్ ఉన్నారు.


మోత్కూరు : చెక్కు అందజేస్తున్న గ్రూపు సభ్యులు

ఆర్థిక సాయం అందజేత

యాదగిరిగుట్ట : గుట్ట మున్సిపాలిటీలోని యాదగిరిపల్లికి చెందిన బరిగె సాయిలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌గౌడ్ శనివారం పరామర్శించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు శ్యాంసుందర్, చంద్రమౌళి యాదవ్, కృష్ణ, రాజమణి, నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వృద్ధులకు చేతికర్రలు పంపిణీ

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామంలో శనివారం ఆరుట్ల ఫౌండేషన్ చైర్మన్ ఆరుట్ల సుశీలాదేవి వృద్ధులకు చేతి కర్రలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా 100మందికి పైగా వృద్ధులకు చేతికర్రలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి, సీపీఐ జిల్లా నాయకులు కొల్లూరి రాజయ్య, కార్యదర్శి లింగం, గ్రామస్తులు మొగిలి సారి, కొన్యాల పరమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

వలిగొండ : కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని స్థానిక ఎంపీపీ నూతి రమేష్ అన్నారు. శనివారం మండలంలోని సంగెంలో గల శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామంలోని పార్టీ ముఖ్య నాయకులతో సమావేశంలో నిర్వహించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సత్తిరెడ్డి, రవి, నరసింహ, కిష్టయ్య, సంజీవరెడ్డి, సుధాకర్, సహదేవ, వెంకన్న, నారసింహారెడ్డి పాల్గొన్నారు.

నిధులు మంజూరు

యాదగిరిగుట్ట రూరల్ : చొల్లేరు–చీమలకొండూర్ బీటీ రోడ్డు నిర్మాణానికి 1.98 కోట్లు డీఎమ్ఎఫ్ నిధులు మంజూరయ్యాయని సర్పంచ్ తోటకూరి బీరయ్య తెలిపారు. శనివారం మండలంలోని చొల్లేరు గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నిధుల మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ గొంగిడి సునీతకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.5లక్షలు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని 12వ వార్డు పరిధిలో జంగాల కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.5 లక్షలు తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ మంజూరు చేశారని వార్డు కౌన్సిలర్ కూరెళ్ల కుమారస్వామి తెలిపారు. శనివారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా కాలనీవాసులతో ఆయన కలిశారు. రూ.2 లక్షల వ్యయంతో గాంధీనగర్‌లో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను సొంతంగా ఏర్పాటు చేయిస్తానని వార్డు కౌన్సిలర్ కుమారస్వామి తెలపడంతో ప్రారంభోత్సవానికి తాను విచ్చేస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

వంతెనకు సైడ్‌వాల్ నిర్మించాలి

వలిగొండ : మండల కేంద్రంలోని మూసీ కాల్వ వంతెనకు సైడ్ వాల్ నిర్మించాలని సీపీఎం నాయకులు అధికారులను కోరారు. శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో సాయినగర్‌లో కాలనీలో ఇంటింటికి సీపీఎం కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాటూరు బాల్ రాజు, రాజయ్య, స్వామి, శ్రీనివాస్, శ్రీశైలం రెడ్డి, రాం చంద్రం, నర్సింహ, వెంకట్ రెడ్డి, లింగం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


భూదాన్‌పోచంపల్లి : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


సంస్థాన్‌నారాయణపురం : అల్లందేవి చెర్వులో..

రామన్నపేట : మండలంలోని బోగారం ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు. ప్రధానోపాధ్యాయుడు ఎం.వెంకట్‌రెడ్డి విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.విఘ్నేశ్వర్‌రాణి, డి.శ్రీలత, కె.శేఖరయ్య, శ్రీవాణి, డి.సరోజ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. అలాగే ప్రజాప్రతినిధులుగా, ఉన్నత అధికారులుగా వివిధ పాత్రలు పోషించి మెప్పించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు ప్రధానోపాధ్యాయురాలు అనిత బహుమతులు ప్రదానం చేశారు.

గుండాల : మండలంలోని గంగాపురం గ్రామ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో 55ఏళ్లుగా పనిచేసిన చీనూరు సోమయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సైదులు, ఉపసర్పంచ్ మంజుల, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి, రిటైర్డ్ హెచ్ఎం సోమిరెడ్డి తదితరులుపాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని అల్లందేవీ చెర్వు గ్రామంలో ఎభుత్వ పాఠశాలలో స్థానిక స్వపారిపాలన దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించినారు. విద్యార్థులు ప్రజాప్రతినిధులు, ఆధికారులు, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాంలో పలువురు పాల్గొన్నారు.

పట్టాభూమిలో ప్రభుత్వ పనులు నిలిపివేయాలి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పెద్దరావులపల్లి గ్రామంలోని సర్వేనంబర్ 578లోని గుర్రాల చంద్రయ్యకు చెందిన పట్టా భూమిలో అక్రమంగా ×మన ఊరు–మన బడి×లో భాగంగా చేపడుతున్న నిర్మాణాలను వెంటనే ఆపాలని బాధితులు శనివారం ఎంపీడీఓ బాలశంకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు గుర్రాల సరోజన, వేణుగోపాల్, శ్రీనాథ్, గుర్రాల శ్రీకాంత్, శ్రీధర్, శ్రవన్‌కుమార్ మాట్లాడుతూ సుమారు 35ఏళ్ల క్రితం గ్రామానికి చెందిన విజయ్‌రెడ్డి వద్ద 1.24 ఎకరాల భూమిని కొనుగోలు చేసి సాగు చేసుకొంటూ కబ్జాలో ఉన్నామని తెలిపారు. అయితే గ్రామానికి చెందిన కొందరు గ్రామకంఠం భూమిగా ఫోర్జరీ పత్రాలు సృష్టించారని తెలిపారు. ఇదే విషయమై హైకోర్టును ఆశ్రయించగా ప్రస్తుతం కోర్టులో కేసు నడుస్తుందని తెలిపారు. విచారణలో ఉండగానే ఇటీవల ప్రభుత్వ నిర్మాణాలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే విచారణ చేసి తమకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

బొమ్మలరామారం : రైతులు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు గడించవచ్చని, ఎకరం వరికి అవసరమైన నీటితో 4ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని మర్యాల గ్రామ సర్పంచ్ గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు మంజూరు కావడం లేదని ఏళ్ల తరబడి ఎదురుచూపులే మిలిగి వడ్డీలు మీద పడుతున్నాయని సభ దృష్టికి తీసుకువచ్చారు. కంచల్ తండాలో గ్రామపంచాయతీ భవనం అసంపూర్తిగా ఉందని, మంచి నీరు సరిపడా అందడం లేదని వాటర్ ట్యాంక్‌ను మంజూరు చేయాలని తిమ్మాపూర్ ఎంపీటీసీ శ్రీహరి సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధీర్ రెడ్డి, ఎంపీడీఓ సరిత, వైస్ ఎంపీపీ శోభచంద్రమౌళి, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, పలు శాఖల అధికారులు, పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి

మౌలిక వసతుల కల్పనకు కృషి


సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

భువనగిరి : పట్టణంలోని ప్రతి వార్డులో మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 6,18వ వార్డుల్లో పర్యటించి వార్డుల్లో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓపెన్ డ్రెయినేజీలను పరిశీలించి మాట్లాడారు. ఓపెన్ డ్రెయినేజీ ఉన్న ప్రాంత్రాల్లో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణాలకు చర్యలు తీసుకుంటామనన్నారు. అంచెలంచెలుగా వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అంతకు ముందు సమ్మద్ చౌరస్తా నుంచి జంఖానగూడెం చౌరస్తా వరకు జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన వెంట జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ కొల్పుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, కౌన్సిలర్ అందె శంకర్, బీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శి ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు హరికిషన్, సహదేవ్ పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి


ఆలేరులో రాస్తారోకో చేస్తున్న టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు

భువనగిరిటౌన్ : కేంద్ర ప్రభుత్వ పెంచిన గ్యాస్ ధరనుల వెంటనే తగ్గించాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ రవివర్ధన్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఎస్పీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల రాజు, నాయకులు రామచంద్రయ్య, దాసు, మొరిగాడి శ్రీశైలం, బాసాని మహేందర్, క్యాసని నవీన్, లావణ్య, నవీన్, సిలువేరు నర్సింగ్ రావు, బర్రె నాగేష్, అనిల్‌కుమార్, పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం బస్టాండ్ సమీపంలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, మాట్లాడుతూ రూ.410 ఉన్న వంట గ్యాస్ ధర తొమ్మిది ఏళ్లలో మూడింతలు పెరిగిందన్నారు. బడా కార్పొరేట్ శక్తులకు మోదీ ప్రభుత్వం కొమ్ము కాస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మహిళ రాష్ట్ర కార్యదర్శి పావని, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, పట్టణ మండల అధ్యక్షురాలు పాము అనీత, అనీత, నీలం వెంకటస్వామి, విద్యాసాగర్, లోకేష్, యూన్సీ, అలివేలు, రాణీ, సునీత, కల్పన, పల్లె సంతోష్, శ్రీపాల్‌రెడ్డి, అంజనేయులు, ధశరథ, సుగున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మూడు రెట్లు పెరిగిన ధరలు

తుర్కపల్లి : మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నుంచి గ్యాస్ ధరలు మూడు రెట్లు పెరిగాయని పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. ధరలు తగ్గించాలని పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా మండలంలోని మాదాపూర్‌లో కట్టెల పొయ్యితో రోడ్డుపై వంట చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, నాయకులు కొక్కొండ లింగయ్య, జహంగీర్, వెంకటేశం, నర్సింహ, నాగులు పాల్గొన్నారు.

శిలాఫలకం ఎదుట నిరసన

తుర్కపల్లి : మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ శంకుస్థాపన చేసి ఏడాది అవుతున్నా పనుల ప్రారంభించకపోవడంపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ శిలాఫలకం ఎదుట శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేశ్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిధుల మంజూరు కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొప్ప క్రిష్టారెడ్డి, పాల జెమ్మయ్య,పాల చంద్రయ్య, పాల భాస్కర్, దేవరుప్పుల ఎల్లయ్య, గుజ్జుక రాంచంద్రం, మంత్రి సాయి,నల్ల రవి,కోట రాములు, గోధల బిక్షపతి,సూర బోయిన మల్లయ, గుండ హరి బాబు, చంద్రయ్య పాల్గొన్నారు



శిలాఫలకం ఎదుట నిరసన వ్యక్తం కాంగ్రెస్ నాయకులు

బస్టాండ్ ఎక్కడికీ తరలిపోవడం లేదు

యాదగిరిగుట్ట : పట్టణంలో ఉన్న బస్టాండ్ తరలిపోతుందని ఊహాగానాలతోనే అఖిలపక్షం నాయకులు ప్రభుత్వ విప్ గొంగిడి సునీతపై పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతూ, అసత్య ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య అన్నారు. పట్టణంలోని గొంగిడి నిలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 28న యాదాద్రికి సీఎం కేసీఆర్ వస్తారనే సమాచారంతో అఖిల పక్షం పార్టీలైన కాంగ్రెస్, సీపీఐ, బీజేపీ ఇతర పార్టీలు బంద్‌కు పిలుపునిచ్చి, సీఎంను అడ్డుకుంటామని చెప్పడం హాస్యస్పదం అన్నారు. ఇక ఆటో కార్మికులకు ఇబ్బందులు జరిగింది వాస్తవమేనని, వారి సమస్యను పరిష్కరించాలనే ఆలోచన ప్రభుత్వ విప్ సునిత కృషి చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్, జిల్లా రైతు బంధు డైరెక్టర్ వెంకటయ్య, సెక్రటరీ జనరల్ నరహరి, మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు ఉన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

మోత్కూరు : తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రత్యేక నిధుల నుంచి మంజూరైన రూ.5 లక్షల వ్యయంతో శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం ఎదుట చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండగోని రామచంద్రుగౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, వైస్ చైర్మన్ వెంకటయ్య, కౌన్సిలర్ కల్యాణ్‌చక్రవర్తి, ఆలయ కమిటీ ప్రతినిధులు యాదయ్య, నర్సయ్య, రాజయ్య, వెంకన్న, శ్రీను, రాజు, అంజయ్య, కిష్టయ్య, సీతయ్య ఉన్నారు.


పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్